RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ శుక్రవారం 02.01.2026 సంపుటి : 03 సంచిక : 32 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Friday 02.01.2026 Volume: 03 Issue 32 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## ఆ రూట్లో తొలి వందే భారత్ స్లీపర్



2

## నీళ్లు..నిప్పులు..నిజాలు

# ముదురుతున్న లొల్లి



- కేసీఆర్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే
- కేసీఆర్ హయాంలోనే తీరని అన్యాయం
- సీఎం రేవంత్ రెడ్డి

7

సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

- అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడరే అనుముల రేవంత్
- కేసీఆర్‌పై గోబెల్స్ ప్రచారం
- మాజీ మంత్రి హరీష్ రావు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు రేవంత్‌రెడ్డి తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని పారించారని విమర్శలు చేశారు.



## బతకలేని బతుకులు

### నంద్యాల జిల్లాలో దారుణం
### ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి తండ్రి ఆత్మహత్య



ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో దారుణం చోటు చేసుకుంది. ముగ్గురు పిల్లలను పోషించలేక ఓ భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పాలలో విషమిచ్చి తాను తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

2

### రాష్ట్రంలో రికార్డు స్థాయిలో
## మద్యం అమ్మకాలు




న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరా లను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జర గడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి.

2

## త్వరలో 265 ఏఈఈ పోస్టుల భర్తీ

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 1 :** రోడ్లు, భవనాల శాఖలో ఖాళీగా ఉన్న 265 ఏఈఈ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే శాఖలో వివిధ హోదాల్లో పనిచేసే ఇంజినీర్లకు ప్రమోషన్లు కల్పించనున్నట్టు తెలిపారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆర్‌అండ్‌బీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ ఉద్యోగులు రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉండే ఏఈలకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని, ఉద్యోగుల కోరిక మేరకు ఈ ఏడాది అన్ని హంగులతో కూడిన ఆడిటోరియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.11,399 కోట్ల ప్రతిపాదిత హ్యామ్ ప్రాజక్టును ఓ కొలిక్కి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, దీనిపై త్వరలో సీఎంను కలిసి చర్చించనున్నట్టు తెలిపారు. ట్రిపుల్ ఆర్‌కు అనుసంధానంగా గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ కాలేజీలు సహా టిమ్స్, నిమ్స్, ఉస్మానియా దవాఖానలు, హైకోర్టు, జిల్లా కోర్టులు, కలెక్టరేట్లలో నిర్మాణ పనులతోపాటు రూ.60 వేల కోట్ల విలువైన రోడ్లు నిర్మిస్తామని వివరించారు. ఇందులో డబుల్ లేన్, ఫోర్ లేన్, 6 లేన్ రోడ్లు ఉన్నాయని పేర్కొన్నారు.

## వామ్మో..
# పెద్ద పులులు!

- 14 రోజులుగా బెల్లంపల్లి శివారు ప్రాంతాల్లో టెన్షన్ ..టెన్షన్
- పులుల సంఖ్యపై నేటికీ తేలని స్పష్టత



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివారు ప్రాంతాల్లో పెద్ద పులి పేరు వింటేనే ప్రజలు హడలిపో తున్నారు.

5

### న్యూఇయర్ వేళ విషాదం..
## జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి



కొత్త ఏడాది రోజున జర్మనీలో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలం గాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది.

2

# ఆ రూట్లో తొలి వందే భారత్ స్లీపర్

## ప్రకటించిన రైల్వే మంత్రి



**ఢిల్లీ:** రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నట్లు ప్రకటించింది. తొలి రైలు గౌహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ఈ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 'వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్.. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది' అని తెలిపారు. జనవరి 18-19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. భారతీయ రైల్వేశాఖ ప్రతిష్ఠాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ కోటా-నాగ్దా సెక్షన్ మధ్య ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్ కూడా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోని రైల్వే శాఖ మంత్రి ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రైలు హైస్పీడ్‌తో దూసుకెళ్తున్నప్పటికీ నీళ్లతో నిండుగా ఉన్న గ్లాసు లు మాత్రం తొణకకుండా స్థిరంగా ఉన్నట్లు వీడియోలో కనిపించింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

### ప్రత్యేకతలు..

వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. టాయిలెట్‌లో ఎలాంటి బటన్ నొక్కకుండా దానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది. ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాస్ట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ రైళ్లలో కోచ్‌ల సంఖ్య దాదాపు 16-20 మధ్య ఉంటుంది.

# బతకలేని బతుకులు

## నంద్యాల జిల్లాలో దారుణం

## ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి తండ్రి ఆత్మహత్య



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో దారుణం చోటు చేసుకుంది. ముగ్గురు పిల్లలను పోషించలేక ఓ భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో సురేంద్ర (35) అనే భవన కార్మికుడు భార్య మహేశ్వరి ( 32) అనారోగ్యంతో గతేడాది ఆగస్టు 16న ఆత్మహత్య చేసుకుంది. వీరికి కావ్యశ్రీ(7), ధ్యానేశ్వరి(4), సూర్య గగన్ (2) , ముగ్గురు పిల్లలున్నారు. వీరికి పాలలో విషమిచ్చి తాను తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో

# మద్యం అమ్మకాలు




**హైదరాబాద్ :** న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌తో పాటు సర్పంచ్ ఎన్నికలు రావడం మద్యం అమ్మకాలపై గణనీయమైన ప్రభావం చూపినట్లు పేర్కొన్నారు. ఈ భారీ ఆదాయానికి మరో ప్రధాన కారణంగా కొత్త మద్యం పాలసీని అధికారులు పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్ర అబ్కారీ శాఖకు భారీ ఆదాయం సమకూరినా .. ఇలాంటి పద్ధతుల్లో రావడం ఆందోళన వ్యక్తమవుతున్నది.

# పెరుగనున్న సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా ధరలు

## ఫిబ్రవరి 1 నుంచి అమలు

**న్యూఢిల్లీ:** సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెరుగనున్నాయి. వాటిపై జీఎస్టీతోపాటు అదనపు సెస్ విధించనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధిస్తారు. బీడీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. అలాగే పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తారు. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు ఉంటుంది. గతంలో ఉన్న కంపెన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సు అమలు చేస్తారు. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా ప్యాకింగ్ యంత్రాలు (సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలు)ని యమాలను కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడిచింది. దీంతో వాటి తయారీ మెషిన్స్‌పై కూడా అదన పు పన్నులు ఉంటాయి. అయితే పాన్ మసాలా తయారీపై కొత్తగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది.



## న్యూఇయర్ వేళ విషాదం..

## జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి



కొత్త ఏడాది రోజున జర్మనీలో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# చట్ట వ్యతిరేక చర్యలను సహించం



- సత్ప్రవర్తనతో జీవిస్తే రౌడీ షీట్ తొలగిస్తాం
- భవిష్యత్తులో కూడా రౌడీ షీట్లను ఎత్తేస్తాం
- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రత్ సింగ్

**జనోదయ, వరంగల్ క్రైమ్, జనవరి 1:** ఎలాంటి చట్టవ్యతిరేఖ చర్యలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో జీవితం కొనసాగిస్తే రౌడీ షీట్ నుండి పేర్లను తొలగించబడుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలియజేసారు. నూతన సంవత్సరం వేళ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రత్యేక 'పరివర్తన' కార్యక్రమం ద్వారా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానితులపై వున్న రౌడీ షీట్లను తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వు పత్రాలను సిపి చేతుల మీదుగా రౌడీ షీటర్లతో పాటు కేడీలు, అనుమానితులకు అందజేశారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో రౌడీ షీటర్లతో పాటు, కేడీలు, అనుమానితుల సుదీర్ఘ కాలంగా జాబితాలో వున్న పేర్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా వృద్ధాప్యంతో పాటు, సత్ప్రవర్తనతో జీవితాలను గడుపతున్నట్లుగా ఉన్నతాధికారుల సమీక్ష అనంతరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గుర్తించబడిన 19 మంది లో 5గురు రౌడీ షీటర్లు, 12మంది అనుమానితులు,కెడీ ఒకరు,డిసి ఒకరిని సంబంధిత పోలీస్ షీట్ల పేర్లను తొలగిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు అందజేశారు. ప్రస్తుతం ఎలాంటి జీవితాన్ని గడుపుతున్నారని పోలీస్ కమిషనర్ రౌడీ షీటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటంతో కారణంగానే మీపై పోలీస్ స్టేషన్లలో రౌడీ షీట్లను తెరవడం జరిగిందని, ప్రస్తుతం మీ ప్రవర్తన బాగుందని విచారించిన అనంతరంపై రౌడీ షీట్లను తొలగించడం జరిగిందని వివరించారు.

**భవిష్యత్తులో కూడా...**ఇదే రీతిలో భవిష్యత్తులో కూడా ఎలాంటి సంఘ వ్యతిరేక,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా మీ వృత్తులను కొనసాగిస్తూ జీవితాన్ని గడుపుతారని మీపై నమ్మకం వుందని, అలాగే భవిష్యత్తులో ఇదే రీతిలో రౌడీ షీట్లను తొలగించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. కార్యక్రమలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయ క్,అదనపు డిసిపి రవి, ఏసిపి దేవి డ్రాజు, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్, మల్లయ్య పాల్గొన్నారు.

## శ్రీ సితార హాస్పిటల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**జనోదయ, గంగాధర జనవరి 1:**

నూతన సంవత్సరం సందదరేగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ఆధ్వర్యంలో శ్రీ సితార హాస్పిటల్ - 2026 నూతన క్యాలెండర్ను హాస్పిటల్ మేనేజ్మెంట్ తడగొండ ఉదయ్ సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్ రావు, కురిక్యాల గ్రామ మాజీ సర్పంచ్ మేచినేని నవీన్ రావు, గడ్డం స్వామి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అలాగే బూరుగుపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆన్నల్ దాస్ తిరుపతి, వార్డు సభ్యులు హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హాస్పిటల్ సేవలు ప్రజలకు మరింత విస్తరించాలని నేతలు ఆకాంక్షించారు.

## ధూప దీప నైవేద్య పథకంలో
# 24 దేవాలయాలు

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**రాష్ట్ర ప్రభుత్వ ధూప దీప నైవేద్య పథకంలో మంథని నియోజకవర్గంలోని 24 ఆలయాలను రా ష్ట దేవాదాయ శాఖ చేర్చినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.**

**మంథని, జనవరి 1 :** రాష్ట్ర ప్రభుత్వ ధూప దీప నైవేద్య పథకంలో మంథని నియోజకవర్గంలోని 24 ఆలయాలను రాష్ట్ర దేవాదాయ శాఖ చేర్చినట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వీటిలో రామగిరి మండలం పన్నూరు శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర ఆంజనేయ స్వామి దేవాలయం, రత్నాపూర్ శ్రీ కోదండ రామాలయం, వకీల్ పల్లిలోని శ్రీ అభయాంజనేయ ఆలయ, ముస్త్యాల శ్రీ అభయాంజనేయ ఆలయాలు ఉన్నాయ ని పేర్కొన్నారు.అలాగే మంథని మండలం చిన్న హెూదాల మర్రిపాడు ఆంజనేయ స్వామి, మంతయంలోని శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయం, మల్లారంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, నాగారంలోని శ్రీ కోదండ రామాల యం, గంగాపూర్లోని శ్రీ భక్త మల్లెల హనుమాన్ ఆలయం, వెంకటాపూర్ లోని శ్రీ అభయాంజనేయ ఆలయం, బెస్తపల్లిలోని శ్రీ అభయాంజనేయ ఆలయం, ఏక్లాస్పూర్లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, సిరిపురంలోని

శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం, గుంజపడుగు లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆల యం, మంథనిలోని శ్రీ అభయాంజ నేయ ఆలయాలు ఉన్నట్లు తెలిపారు. కమాన్పూర్ మండలం గుం డారంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయం, కాటారం మండలంలోని కొత్తపల్లి శ్రీ అభయాం జనేయ ఆలయం, ఒడిపిల వంచ శ్రీ భూ నీల సమేత వెంకటేశ్వర స్వామి ఆలయం, అంకుస్తాపూర్లోని శ్రీ భక్తాం జనేయ స్వామి ఆలయం, జగ్గ య్యపల్లి శ్రీ అభయాంజనేయ ఆలయం, దామరకుంట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం, మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ శ్రీ హనుమాన్ శివ పంచాయతన్ ఆలయం, కుదురుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, ఎలికేశ్వరం శ్రీ అలకేశ్వర స్వామి ఆలయాలు ఈ పథకంలో చేర్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

# సరస్వతీ పుత్రుడు.. విజ్ఞాన ప్రతిభా సంపన్నుడు

## డాక్టర్ గుంజి వెంకట రత్నం

అజో–విభొ–కందాళం ఫౌండేషన్ 1993వ సంవత్సరంలో ఆవిర్భవించింది. గత 32 సంవత్సరాలుగా 'ప్రతిభా మూర్తి జీవితకాల సాధన' సత్కారోత్సవాలను ఆంధ్రదేశ్‌లో వివిధ నగరాలలో నిర్వహిస్తున్నది. సాహిత్య– కళ– సంస్కృతిక– సాంఘిక సేవ రంగాలలో ప్రతిఫలం కానీ, ప్రయోజనం కానీ ఆశించక స్వీయ ప్రజ్ఞా సమున్మేషంతో ఒక జీవితకాలం తమ సృజనాత్మక ప్రతిభను వెలార్చిన వారిని 'ప్రతిభా మూర్తిగా' సత్కరించడం ఈ పురస్కారం లక్ష్యం – ఆశయం. ఈ పురస్కార గ్రహీతకు ప్రశంసా పత్రము– జ్ఞాపిక – లక్ష రూపాయల నగదు అజో– విభొ– కందాళం సంస్థ అందజేస్తుంది. ఈ సంవత్సరం 'ప్రతిభామూర్తి పురస్కార' గ్రహీతగా డాక్టర్. గుంజి వెంకట రత్నంని ఎంపిక చేసింది.

**డాక్టర్.గుంజి వెంకటరత్నం గురించి చిరు పరిచయం**

రత్నం 16 –5 –1937 కలిచేడు (నెల్లూరు జిల్లాలో ) వెంకట లక్ష్మమ్మ ,వెంకటేశ్వర్లుకు జన్మించారు. ప్రాథమిక విద్య స్వగ్రామం లోనూ, హైస్కూల్ విద్య సైదాపురంలోనూ జరిగింది. నెల్లూరు వి.ఆర్. కళాశాలలో బి.ఏ. పూర్తి చేశారు. 1965లో వరంగల్ ఏ.జే. మిల్స్‌లో ఉద్యోగం చేశారు. 1967–69 వరంగల్ పీ.జీ. సెంటర్ (కాకతీయ యూనివర్సిటీ)లో ఎం.ఏ.(తెలుగు) ప్రథమ శ్రేణి,ప్రథముడిగా ఉత్తీర్ణుడయ్యారు. 1970లో సి.కే.ఎం. కళాశాలలో లెక్చరర్‌గా ఉద్యోగం, ఆచార్య రామరాజు పర్యవేక్షణలో ఎం.లిట్., ఆచార్య సుప్రసన్నాచార్య పర్యవేక్షణలో పి.హెచ్.డి. డిగ్రీలనందుకున్నారు. డా.రత్నం పర్యవేక్షణలో 10 పి.హెచ్.డిలు, మరికొన్ని ఎం.ఫిల్.డిగ్రీలు వచ్చాయి. 1995లో పదవి విరమణ చేశారు. ప్రముఖ పరిశోధకులుగా ప్రసిద్ధి పొందారు. అభిమానాంశం విజ్ఞాన సర్వస్వాల నిర్మాణం. ఉద్గ్రంథాలయిన మహాభారత విజ్ఞాన సర్వస్వం లాంటి ఐదు విజ్ఞాన సర్వస్వాల నిర్మాణం చేశారు. విశిష్ట రచనలు అనేకం చేశారు.

**డాక్టర్.గుంజి వెంకట రత్నం అనేక గ్రంథాలు రాశారు వాటిలో ముఖ్యమైనవి:**

హంస వింశతి– కావ్య స్వరూపము– విజ్ఞాన సర్వస్వ లక్షణాలు (1989), విజ్ఞాన సర్వస్వాలు– విశ్లేషణత్మక అధ్యయనము (1995), రత్నమాలిక (పూర్వ విద్యార్థులు ప్రచురించిన అభినందన గ్రంథం)(1996), తెలుగులో విజ్ఞాన సర్వస్వాలు(తెలుగు అకాడమీ)(2012), విజ్ఞాన సర్వస్వాలు – వాటి నిర్మాణము(2014), మహాభారతంలో ఇవి మీకు తెలుసా(2019), నా అమెరికా యానం(2020), వ్యాసరత్న ప్రభా వలి (2021), హంస వింశతి –విజ్ఞాన సర్వస్వము(1989), హంస విజ్ఞాన సర్వస్వం రెండో సంపుటం (1995), కాకతీయ పంచ వింశతి (ఓరుగల్లు కథలు)(2024), సూక్తి రత్న ప్రభావళి(2024), కలిచేడు కథా విపంచి (మైకా మైన్స్ కథలు), డాక్టర్ వెంకటరత్నం గారి సాహిత్య దర్శిని (2025), శ్రీమదగేవద్గీతా వ్యాసావళి, వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వం,రెండవ ముద్రణ (2025),

**పద్య రచనలు :**

శ్రీ భగవద్గీత– సంస్కృతం నుండి తెలుగు అనువాదము, తాత్పర్య సహితము, తెలుగు బాల మహా శతకము,సూక్తి రత్న ప్రభావాళి (వచన కవిత)

**విజ్ఞాన సర్వస్వాలు :**

వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వము(2008), ప్రాచీన సమాజ విజ్ఞాన సర్వస్వము(2014) మహాభారత విజ్ఞాన సర్వస్వము 3 సంపుటాలు (2019),హంస వింశతి విజ్ఞాన సర్వస్వము, రెండవ ముద్రణ (2024),

**ఆంగ్ల రచనలు :**

సర్కిల్ ఆఫ్ లర్నింగ్ – ఏ స్టడీ ఇన్ తెలుగు ఎన్ సైక్లోపీడియా మేకింగ్ (1994),ఎన్ సైక్లోపీడియా అండ్ ఇట్స్ మేకింగ్ (2015)

**సంపాదకత్వం వహించినవి :**

తెలుగు నాటక రంగం– రచను ప్రయోగం (1989), పేర్వారం ఇంటర్వ్యూలు (1997), ప్రసన్న శారద.

**అముద్రిత గ్రంథాలు:**

ధన్యజీవి (నాటిక), హంస వింశతి –సమకాలీన జీవిత విధానం (ఎం.లిట్. సిద్ధాంత (గ్రంథం), గోవింద రాజ శతకము, వెంకటేశ్వర శతకము, ఆంగ్ల పాలనారంభంలో ఆంధ్రుల చరిత్ర, సంస్కృతి., శారద రాత్రులు(గేయ సంపుటి) జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్రీయ సెమినార్లలో సమర్పించిన ప్రసంగ వ్యాసాలు, రేడియో ప్రసంగ వ్యాసాలు, పత్రిక వ్యాసాలు, పీటికలు మొదలైనవి, ఇంటర్వ్యూలు, గోవిందరాజు గుట్ట చరిత్ర (గోవిందరాజ స్వామి మహత్యము)

**ప్రస్తుతం రచనలో ఉన్న గ్రంథాలు:**

భగవద్గీత సంక్షిప్త విజ్ఞాన సర్వస్వము, శ్రమ జీవన సౌందర్యం.

**అవార్డులు :**

"విజ్ఞాన సరస్వనిధి" కళా దీప్తి సాహిత్య, సాంస్కృతిక సంస్థ, వరంగల్. సరస్వతి పుత్ర పురస్కారము, రసమయి ఆర్ట్స్ క్రియేషన్స్ హనుమకొండ., బి.ఎన్.శాస్త్రి విశిష్ట పురస్కారము (వేద సంస్కృతి పరిషత్ మూసి మాసపత్రిక హైదరాబాద్ (2021), కీర్తి పురస్కారము (తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు (2022), ఆచార్య పోలూరి హనుమాన్ జానకి రామ శర్మ స్మారక పురస్కారం (తెలంగాణ సారస్వత పరిషత్తు, హైదరాబాద్ , (2023), ఓరుగల్లు సాహితీ కీర్తి పతాక పురస్కారము( సాహితి బంధు బృందం, వరంగల్ (2023), డాక్టర్ ఇందాక కృషి రావు స్మారక పురస్కారము (మీరా సంగీత మండలి, హనుమకొండ,(2023) "ప్రతిభ మూర్తి జీవితకాల సాధన పురస్కారం" అజో– విభో– కందాళం ఫౌండేషన్ (4–1–2026) ఇలా ...విమర్శ గ్రంధాలు, అనువాదాలు, పద్య రచనలు, గేయ కవితలు, కథలు, యాత్ర చరిత్రలు, శతక రచనలు మొదలైన వైవిధ్యభరితమైన రచనలు 50 వరకు చేశారు. అందులో రెండు ఆంగ్ల గ్రంథాలుండటం విశేషం. కొన్ని గ్రంథాలు లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ యూ.ఎస్.ఏ.అండ్ బ్రిటిష్ లైబ్రరీ లండన్ వారు కేటలాగ్ చేయడం, కార్నిమిలన్ విశ్వవిద్యాలయం పిట్స్ బర్గ్, అమెరికా వారు రూపొందించిన యూనివర్సిటీ డిజిటల్ లైబ్రరీకి ఎంపిక కావడం ప్రత్యేకం.సంపాదకీయాలు, పీఠికలు, పత్రికారచనలు, సెమినార్ల ప్రసంగవ్యాసాలు,ఇంటర్వ్యూలు, అముద్రిత రచనలు బహుధాఉన్నాయి. చైతన్య ప్రవంతి సాహిత్య సంస్థ ద్వారా సాహిత్య సేవ (1970 నుంచి 80) వరంగల్ దయానంద కాలనీలో వెలసిన శ్రీ రత్నగర్భ గణపతి ఆలయ నిర్మాణం అభివృద్ధిలో కీలక పాత్ర వహించారు. నిరంతర కృషి, 2009లో స్థాపించిన ధర్మ సంస్థ ద్వారా ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,భగీరథ సేవా సంస్థ (కలిచేదు) అధ్యక్షునిగా పేదలకు వస్తు పంపిణీ సహకారం, పురస్కారాలు చాలానే ఉన్నాయి. వాటిలో యునైటెడ్ రైటర్స్ అసోసియేషన్ చెన్నై అవార్డు ((1995), కళా దీప్తి, వరంగల్ 'విజ్ఞాన సర్వస్వ నిధి' స్వర కంకణం బహుకరణ (1996), తెలుగు విశ్వవిద్యాల యం, హైద రాబాద్ 'కీర్తి పురస్కారం' (2022), వేద సంస్కృతి పరిషత్, హైదరా బాద్ 'విశిష్ట పురస్కారం' తెలంగాణ సారస్వత పరిషత్, హైదరాబాద్ 'పోలూరి' స్మారక పురస్కారం ఉన్నాయి.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496.**

# పాఠశాల విద్యలో పత్రికా పఠనం ప్రశంసనీయం

ఇటీవల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులు తప్పనిసరిగా వార్తా పత్రికలు చదవాలనే నిర్ణయం తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ నిర్ణయం విద్యను కేవలం పాఠ్యపుస్తకాలకు పరిమితం చేయకుండా, విద్యార్థులను సమాజంతో అనుసంధానం చేసే దిశగా ముందడుగుగా చెప్పవచ్చు. నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు ఎక్కువగా మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా, షార్ట్ వీడియోలకే పరిమితమవుతున్నారు. దీని వల్ల ఏకాగ్రత లోపించడం, మానసిక ఒత్తిడి (డిజిటల్ డిప్రెషన్) వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో పత్రిక పఠనాన్ని అలవాటుగా మార్చడం ద్వారా విద్యార్థుల్లో ప్రశాంతత, ఆలోచనా శక్తి, భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయి. వార్తా పత్రికలు చదవడం వల్ల విద్యార్థులకు జాతీయ, అంతర్జాతీయ విషయాలపై అవగాహన పెరుగుతుంది. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, విజ్ఞానం, పర్యావరణం, క్రీడలు వంటి విభిన్న అంశాలపై సమాచారం లభిస్తుంది. ఇది పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ముఖ్యంగా ప్రస్తుత వ్యవహారాలపై అవగాహన (కరెంట్ అఫైర్స్) పత్రికల ద్వారానే బలపడుతుంది. అదేవిధంగా పత్రిక పఠనం పుస్తక పఠనానికి తొలి మెట్టు వంటిది. రోజూ కొంత సమయం పత్రిక చదవడం ద్వారా చదవాలనే ఆసక్తి పెరిగి, భవిష్యత్తులో నాణ్యమైన పుస్తకాలు చదివే అలవాటు ఏర్పడుతుంది. ఇది విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుంది.

**విద్యార్థులకు పత్రికా పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు :** పత్రిక చదవడం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచుతుంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు పత్రిక ఒక మూల్యమైన మార్గదర్శి. యూపీఎస్సీ, గ్రూప్స్, బ్యాంకింగ్, ఎస్సెస్సీ వంటి పరీక్షలకు సంబంధించిన ప్రస్తుత వ్యవహారాల సమాచారం పత్రికల ద్వారా సులభంగా లభిస్తుంది. పత్రిక విద్యార్థుల్లో విమర్శాత్మక ఆలోచన శక్తిని పెంచుతుంది. వివిధ అంశాలపై భిన్నమైన అభిప్రాయాలను చదవడం ద్వారా వారు ఆలోచించి నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు. పత్రిక చదవడం వల్ల భాషా నైపుణ్యాలు మెరుగుపడతాయి. కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు తెలుసుకోవడం ద్వారా పదసంపద పెరుగుతుంది. ఇది వ్యాస రచన, ప్రసంగం, పరీక్షలలో సమాధానాలు రాయడంలో ఎంతో ఉపయోగపడుతుంది. పత్రికా పఠనం ద్వారా విద్యార్థులకు సామాన్య జ్ఞానం పెరుగుతుంది. దేశం, ప్రపంచం, రాజకీయాలు, శాస్త్ర సాంకేతికత, క్రీడలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన సమాచారం పత్రికలో లభిస్తుంది. దీని వల్ల విద్యార్థులు సమకాలీన పరిణామాలపై అవగాహన పొందుతారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలవాలి. పాఠశాలల్లో ఉదయం అసెంబ్లీ తర్వాత లేదా ప్రత్యేక సమయాన్ని కేటాయించి పత్రిక పఠనం నిర్వహిస్తే విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, అవగాహన, విమర్శాత్మక ఆలోచన పెరుగు తాయి.



మొత్తానికి, వార్తా పత్రిక పఠనాన్ని తప్పనిసరి చేయడం విద్యా వ్యవస్థలో ఒక సానుకూల మార్పు. ఇది విద్యార్థులను కేవలం పరీక్షలకే కాకుండా, బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే ప్రయత్నంగా భావించవచ్చు.

**డాక్టర్ కోమల్ల ఇంద్రసేనారెడ్డి, లైబ్రేరియన్**
**కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్. 9849375829**

జనోదయ



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివారు ప్రాంతాల్లో పెద్ద పులి పేరు వింటేనే ప్రజలు హడలిపో తున్నారు. గత నెల 19న బెల్లం పల్లి బుగ్గ అటవీ ప్రాంతంలో గిరిజనులకు పెద్దపులి కంట పడింది. అప్పటినుండి బుగ్గ, కన్నాల అడవుల్లో సంచరిస్తూ ప్రజలను వణికిస్తోంది. గత నెల 22న పెద్దపులి కరిశెల ఘట్టం అటవీ ప్రాంతంలో మేకల మంద పై దాడి చేసి మేకను చంపే సింది. అదే నెలలో 28న బుగ్గ దేవాలయం పరిస రాల్లో స్థానికు లకు కనిపించగా మరుసటి రోజు చర్లపల్లి, బుగ్గ అటవీ ప్రాంతా నికి సమీపంలోని కన్నాల పత్తి చేలలో రెండు చోట్ల కొద్ది గంటల వ్యవధిలో సంచరించడం ప్రజల్లో మరిం త ఆందోళన కలిగిస్తోంది. దీనిపై అటవీ అధికారుల్లో ఇప్పటికీ స్ప ష్టత లేదు.

# వామ్మో.. పెద్ద పులులు!

- 14 రోజులుగా బెల్లంపల్లి శివారు ప్రాంతాల్లో టెన్షన్ ..టెన్షన్
- పులుల సంఖ్యపై నేటికీ తేలని స్పష్టత

**జనోదయ : బెల్లంపల్లి**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శివారు ప్రాంతాల్లో పెద్ద పులి పేరు వింటేనే ప్రజలు హడలిపో తున్నారు. గత నెల 19న బెల్లం పల్లి బుగ్గ అటవీ ప్రాంతంలో గిరిజనులకు పెద్దపులి కంట పడింది. అప్పటినుండి బుగ్గ, కన్నాల అడవుల్లో సంచరిస్తూ



ప్రజలను వణికిస్తోంది. గత నెల 22న పెద్దపులి కరిశెలఘట్టం అ టవీ ప్రాంతంలో మేకల మంద పై దాడి చేసి మేకను చంపేసిం ది. అదే నెలలో 28న బుగ్గ దేవా లయం పరిసరాల్లో స్థానికులకు కనిపించగా మరుసటి రోజు చర్ల పల్లి, బుగ్గ అటవీ ప్రాంతానికి సమీపంలోని కన్నాల పత్తి చేలలో రెండు చోట్ల కొద్ది గంటల వ్యవధి లో సంచరించడం ప్రజల్లో మరిం త ఆందోళన కలిగిస్తోంది. దీనిపై అటవీ అధికారుల్లో ఇప్పటికీ స్ప ష్టత లేదు. దీంతో బెల్లంపల్లి అట వీ రేంజ్ పరిధిలో రెండు పెద్ద పులులు సంచరిస్తుండవచ్చన్న అనుమానాలు కలుగుతున్నాయి. గతేడాది ఇదే సీజన్‌లో బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని బుగ్గ, కన్నాల, చర్లపల్లి, దుగ్నేపల్లి ప్రాం తాల్లో పెద్దపులి సంచారం భయపెట్టింది. చిన్న బుగ్గ పోలీస్ ఫైరింగ్ రేంజ్ అట వీ ప్రాంతంలో జంట పులు ల సంచారం మరింత ఆం దోళనకు గురి చేసింది.

### కొమురం భీం జిల్లా నుండి పులుల వలసలు

ఉమ్మడి ఆదిలాబాద్ , ప్రస్తు త కొమురం భీం జిల్లా అడ వుల నుండి పెద్ద పులులు మంచిర్యాల జిల్లాకు వలస లు వస్తున్నట్లు తెలుస్తుంది. కాగజ్ నగర్ అటవీ డివి జన్ పెద్దపులులకు పెట్టింది పేరు. డివిజన్ పరిధిలోని సిర్పూర్, కాగజ్ నగర్, దహెగామ్ , లోహ ప్రాంతాల్లో పెద్దపులుల సంచారం అధికంగా ఉంటుంది. కొమురం భీం జిల్లాలోని సిర్పూర్, బెజ్జూర్ అటవీ ప్రాంతాలతో పాటు మహా రాష్ట్రను ఆనుకొని ఉన్న రాజుర అడవులను కలుపుకొని పెద్ద పు లుల సంఖ్య 50కి పైగా ఉన్నట్లు పక్కా సమాచారం ఉంది. ప్రధా నంగా రాజుర ప్రాంతం పెద్దపు లులకు ఆవాస ప్రాంతంగా మారి నట్లు తెలుస్తున్నది. అక్కడి నుండే బెజ్జూర్ , తీర్యాణి అడవుల మీదు గా కిందనున్న మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలో ని కాసిపేట, బుగ్గ అడవులకు పెద్ద పులులు వచ్చి వెళుతున్నా యి.గతేడాది సరిగ్గా జనవరి 31 న బెజ్జూర్ నుండి కన్నాల, బుగ్గ అడవుల్లోకి వలస వచ్చిన బీ 2 పెద్దపులి సరిగ్గా 12 రోజులు తిష్ట వేసి భయపెట్టింది. ఇక్కడి నుండే పెద్దనపల్లి, సోమ గూడెం (దుబ్బగూడం), మందమర్రి పం ప్ హౌస్ , శంకరపల్లి, ఆకెన ప ల్లి పెద్ద దుబ్బ,కాసిపేట శివారు ప్రాంతాల్లో సంచరించింది. బుగ్గ అడవులను దాటి కొమురం భీం జిల్లా మీదుగా భీమారం (చె న్నూ ర్) అడవుల్లోకి వెళ్లిపోయింది.

### 8 నెలలుగా తిర్యాణి టైగర్ ఆవాసం!?

బెల్లంపల్లి బుగ్గ అడవుల్లో తిర్యాణి నుండి వలస వచ్చిన పెద్దపులి (టైగర్) ఆవాసం ఏర్పరచుకొని కాసిపేట,ముత్యం పల్లి, వరి పే ట, బుగ్గ గూడెం, కరిశెలఘట్టం, కన్నాల,తిర్యాణి (మొర్రిగూడెం) అడవుల్లో సంచరిస్తుంది. తిర్యాణి టైగర్ గా దీనిని అటవీ అధికా రులు భావిస్తున్నారు. ఈ టైగర్ పలుసార్లు స్థానికులకు కంటప డడమే కాకుండా పశువులపై దాడులు చేసింది. ప్రస్తుతం బుగ్గ, కరిశెలఘట్టం, కన్నాల అటవీ ప్రాంతాల్లో 13 రోజులుగా సం చరిస్తూ అటవీ అధికారులను, ప్ర భావిత గ్రామాల ప్రజలను కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది.

### ఒకటేనా? మరో పెద్ద పులి వచ్చిందా!

బెల్లంపల్లి బుగ్గ, చర్లపల్లి శివారు అటవీ ప్రాంతాల్లో తిర్యాణి టైగర్ గా గుర్తించిన ఒకటే పెద్ద పులి సంచరిస్తుందా.? లేక మరొక పెద్దపులి ఈ ప్రాంతానికి వలస వచ్చిందా! అన్న విషయంపై స్ప ష్టత రావాల్సి ఉంది. కొంతకా లంగా చర్లపల్లి అటవీ ప్రాంతం లో పెద్దపులి కదలికలు తరచూ కనిపిస్తున్నాయి. అధికారులు ఈ ప్రాంతంలో పెద్దపులి పగ్ మార్క్ (పాదముద్రలు) గుర్తించారు తప్ప సంచరిస్తున్న పులుల సంఖ్య పై స్పష్టత ఇవ్వకపోవడంపై ప్రజల్లో ఆందోళన నెలకొంటుంది. గతే డాది ఇక్కడి నుంచి వెళ్లిపోయిన బీ 2 పెద్దపులి మళ్లీ తిరిగి వచ్చి చర్లపల్లి శివారులో సంచరి స్తుం దా!,మహారాష్ట్ర నుండి ప్రాణహి త మీదుగా బెల్లం పల్లి(చర్ల పల్లి), కాగజ్ నగర్, బెజ్జూర్ అడ వుల వరకు కారిడార్‌గా మార్చు కుని పెద్ద పులులు అనువైన ప్రాంతాలను తమ ఆవాసంగా మార్చుకుంటున్నాయన్న అనుమా నాలపై అటవీ అధికారులు స్ప ష్టత ఇవ్వాలి. ఇక పెద్ద పులుల సంచారంపై ఎప్పటికప్పుడు ప్రభా విత గ్రామాల ప్రజలను అప్రమ త్తం చేయాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉంది.




## క్యాలెండర్‌ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**జనోదయ, మందమర్రి, జనవరి 1:** తెలంగాణ రాష్ట్ర తహసిల్దార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డై రీలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆవిష్క రించారు. గురువారం జిల్లా కేంద్రంలోని క లెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నూ తన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మా ట్లాడారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ జిల్లా అధ్యక్షులు పనకంటి సతీష్ కుమార్ శర్మ, వివిధ మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయిన గ్రీన్ వుడ్ విద్యార్థులు



**జనోదయ, మందమర్రి జనవరి 1:** మండలంలోని తిమ్మాపూర్‌లో గల గ్రీన్ వు డ్ సిబిఎస్ఇ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమోహన్ తెలిపారు. గురు వారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందిం చారు. ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలకు మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు ఎంపికైన వారిలో హరిణి 10వ తరగతి (క్రికెట్), మోక్ష, 8వ తరగతి (హ్యాండ్ బా ల్, గోల్డ్ మెడల్), శ్రీ నిత్య, 8వ తరగతి, (క్రికెట్), భువన్ తేజ , 9వ తరగతి (క్రికె ట్), శ్రీజల్, 7వ తరగతి (లాంగ్ జంప్, 200 మీటర్ పరుగు పందెం) రాష్ట్ర స్థా యి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జి భరద్వాజ నాయుడు అభినందించారు.ఎంపికయిన వి ద్యార్థులను పాఠశాల ఏజియం పవన్ కు మార్, వైస్ ప్రిన్సిపాల్ జి.తిరుపతి, పిఇటి సాగర్, ఉపాధ్యాయులు అభినందించారు.



# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**జనోదయ,మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణ మూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, వివిధ విభాగాల అధికారులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను సమర్ధ వంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. అధికారు లకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఏరియాలో 77శాతం బొగ్గు ఉత్పత్తి


## సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ

**జనోదయ, మందమర్రి జనవరి 1:**

ఏరియాలోని భూగర్భ ఉపరి తల బొగ్గు గనుల్లో డిసెంబర్ మాసానికి గాను నిర్దేశించిన లక్ష్యంలో 77% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. జీఎం కార్యాలయంలోని కానఫరేన్స్ హాల్లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏరియాకు డిసెంబర్ నెలలో 2,57,500 టన్నుల లక్ష్యానికి గాను 1,97,521 టన్నుల బొగ్గు ఉత్పత్తి 77% బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. కేకే5 గనిలో 20వేల టన్నులకు 20,526 టన్నులతో 103 శాతం, కాసీపేట2 గనిలో 80శాతం, కేకే ఓసీపీలో 1,90,000 టన్నులకు 1,49,751 టన్నులతో 79శాతం, కాసీపేట గని 65శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. శాంతిఖని గనిలో ప్రైవేటు కంపెనీ బొగ్గు ఉత్పత్తి చేయడం లేదని, సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఎస్డీఎల్ యంత్రాలతో బొగ్గు ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్కేపీ ఓసీపీ రెండో ఫేజ్ లో వచ్చే ఆర్థిక సం,,లో బొగ్గు ఉత్పత్తి సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనెల 28 నుండి 31 వరకు రాక్ 1ఎ సమీపంలోని పాలవాగు ఒడున సమ్మక్క -సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఆర్కే1ఎ సమీపంలో నిర్వహించనున్న సమ్మక్క జాతరలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. అంతకు ముందు జయం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏస్వోటు జీఎం జివిల్ ప్రసాద్, డీజీఎం పర్సనల్ సీహెచ్ అశోక్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవత్ ఝా, డీజీఎంలు కిరణ్ కుమార్ (ఐఈడీ), కేకే ఓసీపీపీవో మల్లయ్య, మేనేజర్ రామరాజులు పాల్గొన్నారు.







## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జనోదయ, మందమర్రి జనవరి 1:**

మండలంలోని వెంకటాపూర్ గ్రామ పంచాయతీలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సెగ్గం వెంకటేష్ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి గ్రామస్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతానన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామస్తులు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుద్దుల రాజేశ్వరి, వార్డ్ సభ్యులు దుర్గం వెంకటేష్, సెగ్గం నగేష్, శీలం వెంకటమ్మ, వేల్పుల మహేశ్వరి - సాగర్, మాసు సంతోష్, పూదరి ప్రశాంత్, బిఆర్ఎస్ నాయకులు జునేని నారాయణరావు, సిద్ధం వెంకట స్వామి, గ్రామ కార్యదర్శి కె ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు







# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**జనోదయ , మంచిర్యాల ప్రతినిధి**

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సమావేశం మంచిర్యాల జిల్లా కేంద్రంలో గల మామ్స్ మిల్లెట్స్ హోటల్ నందు నిర్వహించారు.అనంతరం రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఏనుగు జెండా ఎగరవేస్తామన్నారు నాయకులు. జిల్లాలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌కు ,అన్ని మునిసిపాలిటీలతోపాటు, మందమర్రి మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జగిత్యాల జిల్లాల జోనల్ ఇన్చార్జ్ కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జులు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మడిపల్లి రాములు,మందమర్రి పట్టణ అధ్యక్షుడు గాజుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కేకే ఓసీపిలో నూతన సంవత్సర వేడుకలు



**జనోదయ, మందమర్రి జనవరి 1:**

నూతన సంవత్సర వేడుకలను సింగరేణి యజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఏరియాలోని కేకే ఓసీపీలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై కేకును కట్ చేసి కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సింగరేణి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి సంస్థను అభివృద్ధి బాటలో నడిపించి, నూతన సం,,లో మరింత ప్రగతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వెంకట వంశీధర్, మేనేజర్ కె రామరాజు, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు ఎస్ రమేష్, ఏఐటీయూసీ యూనియన్ ప్రతినిధి ఎం కోటయ్య, అన్ని యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.




# గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం

సర్పంచి శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం

జనోదయ : పెద్దపల్లి

పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేడగోని శ్రీనివాస్ గౌడ్‌ను నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణతో పాటు జాతీయ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కురుమ మధుకర్ లు సర్పంచ్ని సన్మానించి గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొని పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో అనేక సమస్య లకు సర్పంచి పరిష్కార కర్త కాబట్టి



ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతతో నిర్వర్తించాలని అభిప్రాయపడ్డారు.బహుజన ఉద్యమాల పట్ల అభిమానంతో ఉండే సర్పంచి శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో బీసీల ఐక్యతకు తీవ్రంగా ప్రయత్నిస్తామని తాడూరు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.

# కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే

కేసీఆర్ హయాంలో
తెలంగాణకు తీరని అన్యాయం
సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్, జనవరి1 :** సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తలా వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్



చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోం దని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అనుముల

కేసీఆర్‌పై గోబెల్స్ ప్రచారం ..
రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్

**హైదరాబాద్, జనవరి1 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు రేవంత్‌రెడ్డి తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని పారించారని విమర్శలు చేశారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అనుముల రేవంత్‌రెడ్డినేనని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు. నటనకు ఇచ్చినట్లు అబద్ధాలకు కూడా ఆస్కార్ గనుక ఇస్తే అంతర్జాతీయంగా అందరూ ముక్తకంఠంతో రేవంత్‌రెడ్డినే ఎంపిక చేస్తారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు గురువారం హరీశ్‌రావు ఓ ప్రకటన విడుదల చేశారు. బేసిన్లపై రేవంత్‌రెడ్డికి బేసిక్ నాలెడ్జ్ లేదన్నది బహిరంగ సత్యమని ఆరోపించారు. ఇవాళ కొత్తగా తెలిసింది, ముఖ్యమంత్రికి బచావత్ ట్రిబ్యునల్‌కు, బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు కూడా తేడా తెలియదన విషయం వెల్లడైందని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు.'పాపం కీర్తిశేషులైన బచావత్ ఏ లోకంలో ఉన్నారో కానీ, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రదర్శిస్తున్న అజ్ఞానాన్ని చూసి ఎంత మదన పడేవారోనని విమర్శించారు. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించడం రేవంత్‌రెడ్డి నైజం. అసెంబ్లీకి వస్తే కేసీఆర్‌ను అవమానించమని ఒకవైపు చెబుతూనే అదే ప్రెస్‌మీట్‌లో అర్థం లేకుండా మాట్లాడుతావా. తెలంగాణ పోరాటాన్ని ఉరకలెత్తించి, నాలుగు కోట్ల ప్రజలను ఒక్కటి చేసి ప్రాణాలకు తెగించి నిరాహారదీక్ష చేసి.. కాంగ్రెస్ మెడలు వంచి కేసీఆర్ తెలంగాణను సాధించారు. నీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం కూడా తెలియదు. నీకు తెలిసిందంతా అనాగరికమైన భాష, అభ్యంతరకరమైన పదజాలమే. కేసీఆర్‌ని, నన్ను ఉరి తీయాలని, రాళ్లతో కొట్టాలని అంటూ అనాగరిక వ్యాఖ్యానాలు చేస్తూ.. మరోవైపు మర్యాద పాటిస్తానని సుద్ద పూసలా నటిస్తావా?. డొంక తిరుగుడు మాటలు తప్ప, పోలవరం నల్లమలసాగర్ విషయంలో నేను వేసిన ప్రశ్నకు ఎందుకు సూటిగా సమాధానం చెప్పలేదు' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.'నువ్వు గోదావరి బనకచర్ల మీద సుప్రీంకోర్టులో పోరాడేదే నిజమైతే, ఢిల్లీ మీటింగ్‌కి ఎందుకు పోయావు... కమిటీ ఎందుకు వేశావు, ఆ కమిటీ వేసిన సంగతి ప్రజలకు వెల్లడించకుండా ఎందుకు రహస్యంగా దాచిపెట్టావ్?. కమిటీ వేయడం



అంటేనే ఏపీ జలదోపిడికి తలుపులు తెరవడమే. కృష్ణాలో 763 టీఎంసీలు నువ్వు అడుగుతుంటే కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారని అసత్యాలు చెబుతున్నావ్. కేసీఆర్ 299కి ఒప్పుకున్నది నిజమైతే, మొత్తం 811 టీఎంసీలు పున:పంపిణీ చేయాలని రాష్ట్రానికి వచ్చిన 42 రోజుల్లోనే ఎందుకు లేఖ రాశారు. ఈరోజు నువ్వు కొత్తగా 71శాతం వాటా తెలంగాణకు రావాలని మాట్లాడావు. ఆనాడే కేసీఆర్ 811 టీఎంసీల్లో 69శాతం తెలంగాణకు దక్కాలని డిమాండ్ చేసిన విషయం నీకు తెలియదా? ఎందుకు ఈ నిజాన్ని దాచిపెట్టి గోబెల్స్ ప్రచారానికి ఒడిగడుతున్నావు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్తారు' అని హరీశ్‌రావు నిలదీశారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్



జనోదయ : వేములవాడ

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు 2026 సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ భీమేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెంట ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉన్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



జనోదయ : రాజేంద్రనగర్

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డిలను మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులందరికీ సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మణికొండ యువ నాయకుడు ఉసేన్ జన్మదిన సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లు శుభాశీస్సులు తెలిపారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
డెయిలీ.ఇన్

# పొట్టి ప్రపంచకప్ లక్ష్యంగా ఆసీస్

## 15మందితో స్క్వాడ్ ప్రకటన

స్వదేశంలో యాషెస్ సిరీస్ క్రైవసం చేసకున్న ఆస్ట్రేలియా పొట్టి ప్రపంచకప్ లక్ష్యంగా పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. సీనియర్లు, జూనియర్ల మేళవింపుతో గురువారం క్రికెట్ ఆస్ట్రేలియా 15 మందిని ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకుంటున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లు స్క్వాడ్‌లోకి వచ్చారు. మిచెల్ మార్ష్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న వరల్డ్‌కప్‌లో మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా మరోసారి పొట్టి కప్ పట్టేయాలనే పట్టుదలతో ఉంది. అందుకని సన్నాహక సిరీస్‌తో కలిపి వరల్డ్ కప్ కోసం 15 మందిని ఎంపిక చేశారు సెలెక్టర్లు. ఇటీవలే భారత్‌పై చెలరేగిపోయిన కూపర్ కొన్నెల్లి. బార్ట్‌లెట్, మాథ్యూ కుహ్నెమన్ వంటి కుర్రాళ్లకు వరల్డ్ కప్ బెర్తు దక్కింది.

'ఇటీవల టీ20ల్లో ప్రదర్శనను, అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని స్క్వాడ్‌ను ఎంపిక చేశాం. భారత్, శ్రీలంకలోని పరిస్థితులకు సరిపోయే ఆటగాళ్లకు ప్రాధాన్య మిచ్చాం. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌ల ఆరోగ్యం మెరుగుపడుతోంది. ఈ ముగ్గురు ప్రపంచకప్‌లో ఆడుతారని నమ్ముతున్నాం. అయితే.. ఇది ప్రిలిమినరీ స్క్వాడ్ మాత్రమే. మార్పులు చేర్పులు జరిగే అవకాశముంది' అని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ తెలిపాడు.

ఐపీఎల్ 19వ సీజన్ మినీ వేలంలో రికార్డు ధర (రూ. 25. 20 కోట్లు) పలికిన కామెరూన్ గ్రీన్, బిగ్‌బాష్ లీగ్‌లో గాయపడిన ఆర్సీబీ హిట్టర్ .. ఊహించనట్టుగానే స్క్వాడ్‌లోకి వచ్చారు. అలానే సీనియర్లు మిచెల్ మార్ష్ సారథ్యంలోని ఆసీస్ జట్టు ప్రపంచకప్ కంటే ముందు పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడనుంది. పాక్‌తో సిరీస్‌లో కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఆడే అవకాశముంది. వచ్చే ఫిబ్రవరి 7 భారత్, శ్రీలంక వేదికగా టీ20 ప్రపంచకప్ మొదలవ్వనుంది. గ్రూప్ బీలోని ఆస్ట్రేలియా తమ మ్యాచ్‌లను శ్రీలంకలోని కొలంబో, పల్లెకెలె స్టేడియాల్లో ఆడనుంది.

**ఐపీఎల్ 19వ సీజన్ మినీ వేలంలో రికార్డు ధర (రూ.25.20 కోట్లు) పలికిన కామెరూన్ గ్రీన్, బిగ్‌బాష్ లీగ్‌లో గాయపడిన ఆర్సీబీ హిట్టర్ .. ఊహించనట్టుగానే స్క్వాడ్‌లోకి వచ్చారు.**






**ఆస్ట్రేలియా టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ :**

**మిచెల్ మార్ష్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, గ్జావియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నొలి, ప్యాట్ కమిన్స్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, మాథ్యూ కహ్నేమన్, ఆడం జంపా.**

# నయనతారతో అనిల్ న్యూ ఇయర్ సర్‌ప్రైజ్



సినిమాల ప్రమోషన్స్ విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి దారి ఎప్పుడూ డిఫరెంట్. సినిమా హిట్ కావడమే కాదు, ఆ సినిమాను ప్రేక్షకుల దాకా ఎలా తీసుకెళ్లాలన్న విషయంలో కూడా అనిల్ ప్రత్యేకమైన మార్క్‌ను క్రియేట్ చేశారు. అనిల్ రావిపూడి ప్రస్తుతం మెగా స్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమాతో బిజీగా ఉన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. భారీ అంచనాల నడుమ తెరకెక్కిన ఈ సినిమాపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. ఇక ప్రమోషన్స్ విషయంలో అనిల్ మరోసారి తన క్రియేటివిటీని చూపిస్తున్నారు. సాధారణంగా సినిమా ప్రమోషన్లకు దూరంగా ఉండే నయనతారతోనే సినిమా ప్రారంభంలో ఓ స్పెషల్ వీడియో చేయించి అందరినీ ఆశ్చర్యపరిచిన అనిల్, ఇప్పుడు మూవీ ప్రమోషన్స్‌లో కూడా ఆమెను రంగంలోకి దింపారు. న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ విడుదల చేసిన తాజా వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోలో నయనతారే స్వయంగా అనిల్ రావిపూడిని "ఇప్పటివరకు ఒక ప్రమోషనల్ వీడియో చేశావు.. ఇప్పుడు సినిమా పూర్తయింది కదా, ఇంకేమైనా ప్రమోషన్స్ లేవా?" అంటూ అడగడం ప్రేక్షకులకు నవ్వులు పూయిస్తోంది. ఆ మాట విన్న అనిల్ కళ్లు తిరిగి పడిపోయినట్టు యాక్ట్ చేస్తూ, "మీరు అంతట మీరు ప్రమోషన్ చేస్తా నని అడగడమే పెద్ద ప్రమోషన్" అంటూ చమత్కారంగా స్పందిస్తాడు. ఇక నయనతారతో సినిమా జనవరి 12న రిలీజ్ అని చెప్పిస్తే చాలని చెప్పడంతో, ఆమె కూడా అదే స్టైల్‌లో అనౌన్స్ చేయడం వీడియోలో హైలైట్‌గా నిలిచింది. "హలో మాస్టారూ కెమెరా కొంచెం రైట్ టర్నింగ్ ఇవ్వండి" అంటూ నయనతార చెప్పడం, పక్కన అనిల్ రావడం, ఇద్దరూ కలిసి "ఈ సంక్రాంతికి రప్ఫాడేద్దాం" అనడం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. ఈ వీడియోకు సోషల్ మీడియాలో భారీ రెస్పాన్స్ వస్తుండగా, ఇకపై సినిమా నుంచి రోజుకో అప్డేట్ ఉంటుందని మేకర్స్ కూడా అధికారికంగా ప్రకటించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మొత్తానికి సినిమాతో పాటు ప్రమోషన్లలోనూ అనిల్ రావిపూడి మరోసారి తన మార్క్ చూపిస్తూ, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమాపై అంచనాలను మరింత పెంచేశారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 .... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673